క్లుప్తంగా

గడపగడపకు నిధులతో గ్రామాభివృద్ధి



కలిసిపూడిలో డ్రెయిన్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని కలసిపూడి సర్పంచ్ కేశబోయిన జానకీశ్రీనివాస్ అన్నారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో కలిసిపూడిలో గడపగడపకు నిధులు రూ.16 లక్షలతో శివాలయం వీధి, పెదపేటలో సుమారు 500 మీటర్ల పొడవున నిర్మాణం చేపట్టిన డ్రెయిన్ పనులను సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దంగేటి రామలింగేశ్వరరావు, కేశబోయిన శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ మంతెన చంటిరాజు, రామకూరి కర్నేలు, సచివాలయ కన్వీనర్ కానుబోయిన సత్యనారాయణ, బాతు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

మోగల్లులో డీఎల్పీఓ విచారణ

పాలకోడేరు: మోగల్లు పంచాయతీ కార్యాలయంలో నిధులు మళ్లింపుకు సంబంధించి డీఎల్పీఓ ఎ.కొండలరావు శనివారం విచారణ చేపట్టారు. రికార్డులను తనిఖీ చేశారు. ఫిర్యాదుదారు నేతల శ్యాం కుమార్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోగల్లు పంచాయతీ కార్యదర్శి కె.వెంకటరాజు తన వ్యక్తిగత ఖాతాలోకి పంచాయతీ సొమ్ము జమ చేసుకుంటున్నా విషయం గత విచారణలోని వెలుగులోకి వచ్చినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదని శ్యాంకుమార్ తెలిపారు. విచారణ పూర్తికాగానే ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని కొండలరావు తెలిపారు.

చేపల మేత దొంగతనంపై కేసు

కాళ్ల: చెరువుపై పనిచేస్తూ చేపలమేత దొంగిలించిన ఘటనపై శనివారం కాళ్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఇసుకపల్లి వెంకట సుబ్బరాజు కాళ్ల లంకరోడ్డులో చేపల చెరువును లీజుకు సాగుచేస్తున్నారు. ఆ చెరువుపై పనిచేస్తున్న వ్యక్తి, పక్కనే ఉన్న చెరువు రైతు ఇద్దరూ కలిసి 10 బస్తాలు చేపల మేతను దొంగిలించి వ్యాన్‌లో తరలిస్తుండగా సుబ్బరాజు పట్టుకుని పోలీసు స్టేషన్లో అప్పగించారు. ఈ మేరకు ఎస్సై వీరభద్రరావు కేసు దర్యాప్తు చేపట్టారు.

వేధింపుల కేసు నమోదు

ఇటీవల తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని, దీనికి అత్త, మామ, మరిదిలు సహకరిస్తున్నారని దొడ్డనపూడికి చెందిన మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసును ఎస్సై వీరభద్రరావు దర్యాప్తు చేపట్టారు.

బంగారం, నగదు చోరీ

పాలకోడేరు: తాళం వేసి ఉన్న ఇంటిలో బంగారం, నగదు చోరీకి గురయ్యాయని పెన్నాడకు చెందిన కడిమి దుర్గారావు ఫిర్యాదు చేశారు. ఈ నెల 18న ఇంటికి తాళం వేసి ఊరు వెళ్లానని శనివారం వచ్చేసరికి ఇంటి తలుపులు బద్దలు కొట్టి బీరువాలో ఉన్న ఆరు కాసులు బంగారం, కొంత నగదు చోరీకి గురైనట్టు దుర్గారావు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యం

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్



వీరవాసరం: ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో రోగులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



ఉండి: ఉణుదుర్రులో సురక్ష కిట్టు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

వీరవాసరం: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య పరంగా ప్రజలకు అందుబాటులోకి డాక్టర్లను, నర్సులను, వైద్య సిబ్బందిని తీసుకువచ్చారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం హైస్కూల్లో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, సర్పంచ్ చికిలే మంగతాయారు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, ఎంపీటీసీ సభ్యురాలు బోను జోత్స్నాదేవి, నాయకులు గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారాయణ, మద్దాల అప్పారావు, నూకల కనకారావు, నేతల జ్ఞాన సుందర రాజు, మతల కాశి, మద్దాల సత్యనారాయణ, కందుల సురేష్, వీరవల్లి రాధా, గుబ్బల శ్రీనివాస్, పాల కోటేశ్వరరావు, గూడూరి కొండ, బొంతు రమేష్, గెడ్డం భాస్కరరావు, మద్దాల బాబీ పాల్గొన్నారు.

శ్రీరామపురంలో..

భీమవరం అర్బన్: కుటుంబంలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేదలకు వైద్యాన్ని చేరువ చేస్తున్నారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. మండలంలోని శ్రీరామపురం గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కలిదిండి సుజాత, ఉప సర్పంచ్ కలిదిండి ఫణిరాజు, ఎంపీటీసీ సభ్యురాలు పెన్మెత్స సాయిలక్ష్మి, కలిదిండి చంద్రరాజు, బలరామరాజు, అల్లూరి కృష్ణంరాజు, చింతా ఇమ్మానుయేలు, యేసు రత్నం, కొండేటి లక్ష్మయ్య, ఎం.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ ఉచిత వైద్యమే లక్ష్యం

ఉండి: ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఉండి మండలం ఉణుదుర్రులో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పీవీఎల్ ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య సురక్ష తాత్కాలికంగా ప్రచార ఆర్భాటాల కోసం, రాజకీయ లబ్ధికోసం నిర్వహించే కార్యక్రమం కాదని అన్నారు. పూర్తిస్థాయి వైద్యులు, వైద్య నిపుణులతో వైద్య సేవలు ఉచితంగానే అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగన్ ఆశయమని పీవీఎల్ వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పిన్నంరాజు నాగలక్ష్మి, ఎంపీటీసీ అల్లూరి మాధవి, పార్టీ గ్రామ అధ్యక్షుడు కూనపరాజు వర్మ, జి.సుందర్ కుమార్, దాట్ల కామరాజు, గెడ్డం సత్య, బండి మధు, మాజీ సర్పంచ్ పైలా సత్యనారాయణ, గోపే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య ప్రదాత జగన్

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఆరోగ్య భద్రత ఇస్తున్నారని జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు తెలిపారు. బొండాడపేట గ్రామంలో మండల పరిషత్ పాఠశాల వద్ద గ్రామ సర్పంచ్ గొళ్ల వెంకట సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. అనుభవజ్ఞులైన వైద్యులు ప్రజలకు వైద్య సేవలు అందించారు, మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీలు తయారుచేసిన పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామ కృష్ణంరాజు మాట్లాడుతూ సీఎం జగన్ సంక్షేమ పథకాలతోపాటు ప్రజల ఆరోగ్యానికి భద్రత ఇస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో పీవీఎల్ నరసింహారాజు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతోన్న తీరు, ప్రజల యోగా క్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని తెలిపారు. కరోనా కష్టకాలంలో సైతం గ్రామాల్లో తిరిగి వలంటీర్లతో పాటు పీవీఎల్ నరసింహారాజు సేవలు చేశారని గుర్తు చేశారు. ఉండి ఎమ్మెల్యే ప్రజలను పట్టించుకోకుండా తన ఆర్థిక అభివృద్ధికే పనిచేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో పీవీఎల్ నరసింహారాజును గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గణేష్న రాంబాబు, ఎంపీటీసీ సత్యనారాయణ, పెనుమత్స రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): ప్రజల ఆరోగ్యమే రాష్ట్రానికి మహాభాగ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భావిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం 6 వార్డులో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి వైద్య సేవలను పరివేక్షించారు. వైద్య సేవలపై డాక్టర్లుతో మాట్లాడి వైద్య సేవలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, గాదిరాజు రామరాజు, చింతలపాటి నరసింహారాజు, కట్టా రవిశంకర్, కముజు చిన్న, కముజు శ్రీనివాస్, ములపల్లి స్వామి, కొత్తల కృష్ణ, బాబు, వాసర్ల ప్రవీణ్, వాసంశెట్టి శ్రీనివాస్, అల్లూరి రాజేష్, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోనా, చిగురుపాటిరాజు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం

పాలకోడేరు: అందరికీ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నట్టు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు అన్నారు. శనివారం బంటుమిల్లిలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి కుటుంబాన్నీ లక్షాధికారి చేయాలనే తలంపుతో జగనన్న అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. బీసీలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ వెంద్ర వెంకటస్వామి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నూటికి నూరుశాతం అమలు చేయడంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు. వచ్చే జనవరి నుంచి పింఛన్ రూ.3 వేలకు పెంచి ఇవ్వనున్నట్టు తెలిపారు. పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగం సూరిబాబు, కలిదిండి కృష్ణంరాజు, జెడ్పీటీసీ కాండ్రేకుల నరసింహారావు, ఎంపీటీసీ మల్లుల సూర్యకళ, కలిదిండి ఆనందరాజు పార్టీ మండల అధ్యక్షురాలు కటిక శ్రీదేవి, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, వీరవల్లి లక్ష్మణరావు, కవురు రామయ్య పేరిచర్ల కనకరాజు, వైస్ ఎంపీపీలు సోడదాసి నరేష్, ఆదాడ లక్ష్మీ తులసి, బంగా రమణ బాబు, బొక్కా రాంబాబు, గెడ్డం జోషి, షేక్ పాపా సాహెబ్, గరగపర్రు అబ్బులు, కోడూరి నాగేశ్వరరావు, అవతారం తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బస్సుయాత్రకు సంపూర్ణ మద్దతు

సాక్షి, భీమవరం: వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక బస్సుయాత్రకు మాలమహానాడు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనరింగ్‌సెల్ జిల్లా సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు చెప్పారు. శనివారం భీమవరంలో విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 22న ఏలూరులో నిర్వహించే యాత్ర సన్నాహక సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగ నాగార్జున పాల్గొంటారన్నారు. రానున్న ఎన్నికల్లో అన్నివర్గాల ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయడం ఖాయమని మంగరాజు పేర్కొన్నారు. సమావేశంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కె.రాజారావు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనరింగ్‌సెల్ సభ్యురాలు సుధామ, అనిల్, సునీల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ముద్దాయిలు నేరప్రవృత్తిని విడనాడాలి

సాక్షి, భీమవరం: పట్టణంలోని ప్రత్యేక కారాగారాన్ని 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ధనరాజు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దాయిలంతా నేరప్రవృత్తిని విడనాడి సత్ ప్రవర్తనతో మెలగాలన్నారు. క్షణికావేశంలో చేసే తప్పుల వల్ల కుటుంబం, సమాజానికి దూరంగా ఉండవల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బి.సురేష్ కుమార్, జైలు విజిటింగ్‌లాయర్ పి.అంబేద్కర్, పీఎల్వీ శ్రీలక్ష్మి, జైలు ఇన్‌చార్జ్ పర్యవేక్షణాధికారి ఎ.కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పుచేయడమైనది.

నా పేరు **కోరుకొండ శివ** (పాతపేరు) తండ్రి పేరు. నరసింహమూర్తి, డోర్‌నెం. 21-10-19, సుంకర విజయలక్ష్మి నగర్, రెస్టు హౌస్ రోడ్, భీమవరం -1 , ప.గో.జిల్లా . నా పేరు ఇక నుండి **కోరుకొండ శివయ్య** గా మార్పు చేసుకొనుట జరిగినది (కొత్తపేరు). ఇక నుండి నా పేరు **కోరుకొండ శివయ్య** గా పిలవబడ జరుగుతుంది. గమనించగలరు

ప్రకటన

పి.డి.యస్.వి.బాలాజీ B.Com., B.L., అడ్వకేటు, పాలకొల్లు, సెల్ నెం.94904 39732

ప్రకటన

పి.డి.యస్.వి.బాలాజీ B.Com., B.L., అడ్వకేటు, పాలకొల్లు, సెల్ నెం.94904 39732

ప్రకటన

పి.డి.యస్.వి.బాలాజీ B.Com., B.L., అడ్వకేటు, పాలకొల్లు, సెల్ నెం.94904 39732

మహాలక్ష్మీ నమోస్తుతే

గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవార్ల ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శనివారం ఏడో రోజు సందర్భంగా చాలా గ్రామాల్లో అమ్మవార్లను ధనలక్ష్మీ దేవిగా అలంకరించారు. భీమవరం త్యాగరాజ భవనంలో దుర్గమ్మ వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు.

సాక్షి, నెట్‌వర్క్



ఆకివీడు: బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో పెద్దింటమ్మ



కాళ్ల: ధనలక్ష్మి అమ్మవారి అలంకరణలో కాళ్లకూరు శ్రీలక్ష్మి అమ్మవారు



ఉండి: లలితా త్రిపురసుందరీదేవిగా దుర్గమ్మ అమ్మవారు



భీమవరం (ప్రకాశం చౌక్): పంచారామక్షేత్రం పార్వతీ అమ్మవారు



భీమవరం: త్యాగరాజ భవనంలో అమ్మవారిని దర్శించుకుంటున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వనువులమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్‌గా నాగమణి



వనువులమ్మ దేవస్థానం కమిటీతో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం లలితా త్రిపుర సుందరీ దేవిగా స్థానిక వనువులమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహారాజు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు లంక నర్సింహామూర్తి స్వాగతం పలికారు. అమ్మవారిని పీవీఎల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వనువులమ్మవారి ఆలయ నూతన పాలకవర్గాన్ని పీవీఎల్ ప్రకటించారు. కమిటీ చైర్మన్‌గా పొన్నాల నాగమణి, డైరెక్టర్లుగా బి.ఆదిలక్ష్మి, కె.పేరయ్య, నాగులపల్లి నర్సింహారావు, ఇంటి వీర వెంకట సత్యనారాయణ, కట్టా సత్యనారాయణ, అర్చకులు నర్సింహమూర్తి ఉన్నారు. ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని పీవీఎల్ సూచించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, నగర పంచాయతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వైస్‌చైర్మన్ పుప్పాల పండు, కౌన్సిలర్లు మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, గేదల అప్పారావు, ఎండీ జక్కీ, పట్టణ కమిటీ అధ్యక్షుడు గుండా సుందరరామనాయుడు, ఎస్కే హుస్సేన్, అగ్నికుల క్షత్రియ సంఘం సభ్యులు చింతా చిన్నా, తిరుమాని వెంకటేశ్వరి, పొన్నాల సుబ్బారావు, అగ్నికుల క్షత్రియ యువజన సంఘం అధ్యక్షులు నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.